


# దారిద్ర్య

శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

అర్ధరాత్రేనా నయం-ఒకప్పుడేనా గస్తీ తిరిగే పోలీసువాడయినా కంట పడ్తాడు - రోడ్డుమీద - అంతగా నరసంచారం లేదు. మధ్యాహ్నం రెండుగంటలవేళ ఏ చెట్టుమీది పిట్ట ఆ చెట్టుమీదే శోషిల్లిపోతూంది. పనీ తీరుబాటూ లేని ఒక కుక్కయినా తిరగడం లేదా బాటను-ఎండ తళుకూ వేడీ ఒకదానితో ఒకటి పంతా వేసుకుంటున్నాయి - వాని రాపులాటలో చిక్కబడ్డాను నేను - కాళ్లకు జోడుంది - పైన గొడుగుంది. చేతి రుమాలుతో చెంపల నూరుతూన్న చెమట తుడుచుకుంటూ అవురులు కక్కుతూ అగ్గిలో నుండి ఈదుకోపోతూన్నట్టు ఊర్పులెగా దిగదీస్తూ నడుస్తున్నాను - దూరాన ఎవరో నాలాటి జీవే నావైపు వస్తూన్నట్టుంది - నిదానించి చూస్తే కన్నులనీరు క్రమ్ముతూంది - ఎండ తళుకుకు కన్నులు మిరుమిట్లు కొంటున్నాయి. గొడుగులోకి-కొలిమి ఊదినట్టు వేడిగప్పున ప్రవేశిస్తూంది తలపైగా - పాపమాతడెవడో గాని గొడుగు లేకుండానే నడుస్తున్నాడు - కాళ్లు ఊదీ ఊదీ మెక్కి నడుస్తున్నాడు - కాళ్లుకు జోడుకూడా లేదు వానికి - దడదడా అడుగులు పెడుతూ ఆరోడ్డు ప్రక్కనున్న మఱ్ఱినీడను నిలచేడు - వేసవి గడపడానికి కూనూరు వెళ్లినవానిలాగు కులుకుతున్నాడు. ఆ చెట్టునీడ లో. నేను మొగం తుడుచుకుంటూ కన్నులప్పళించి ముక్కముక్కలుగా వానివేపు చూస్తూ వానిని సమీపించేను -ఆఁ ఆఁ! వీడు నాకు తెలిసినవాడే! మాధవయ్యగారి రామదాసు - మంచివాడు - మధురంగా చమత్కారంగా మాటాడుతాడు - స్నేహపాత్రుడు - అయితే పాపం పుట్టు పేదనిరుపేద - ఎక్కడకో, కానీ పరకా కాశపడి ఈ ఎండ సముద్రంలో ఈదుకు పోతున్నాడు కాబోలు - ముఖం కందగడ్డలాగు ఎఱ్ఱపడి పోయింది. చెక్కలంట చెమట కాలువలు మెరుస్తున్నాయి - చూపుడు వేలు వంపువ నొసలూ దుస్తున్నాడు. జాపోస్తున్నాడు - ఇన్ను అంటున్నాడు. ఆపశోపాలు పడిపోతున్నాడు - నన్ను చూడేదు గాని పోల్చలేదు కాబోలు తలవంచుకొని [illegible] లేని లాల్చిలోకి చూచుకొని కుడిచేతిని లాల్చీ లోకి పోనిచ్చి ఏదో 'లింగకాయ' లాగుంది పైకితీసేడు - ఎఱ్ఱని త్రాడుతో ఎఱ్ఱఎఱ్ఱగా వ్రేలాడుతూ [illegible] - ఆ సమయంలో ఎఱ్ఱదనం కంటబడితే కన్ను [illegible] రామదాసు దానిని మునువ్రేళ్ల పట్టు [illegible] చూస్తున్నాడు - నేనింతలో వానిని [illegible] - [illegible]

ధారణ మయిందా రామదాసూ నీకు క్రొత్తగా అంటూ సమాధాన మపేక్షించి వానిచెంత నిలచేను-వాడు ఎండిన పెదవులు విదనుండి వెల వెలబోయే నవ్వు పకపక విడిచేడు - ఊఁ! లింగధారణము ఎందుకోసం? ఎప్పుడో సాయుజ్యం తెలీదు! అందరికీ తెలుస్తే అది గుప్తం ఎలాగు - ఆశాస్త్ర ప్రవీణతా ఆప్రజ్ఞా ఆ చాకచక్యం గలవాళ్లు వేరూ! వారూ! అది తెలునుకునేవాళ్లెవరున్నారు.

" ఏమిటది? అన్నాను "

" అదా? రెండు ముక్కలతో తెలిసేది కాదు - అదో పెద్దగాధ; టూకీగా నీకేంచెప్పను? ఇంతకూ నీకు బోధపడుతుంది? నకనా? ఈ యెండకు తోడాధోరణిలో పెంతు కండి నేను శోషిల్లి పోవడమే తప్ప " అన్నాడు.

దాహం అలసటా రెండు ఒక తీగలోని పెనవేసుకొని పోతున్నాయి - కన్నులలో ఏదో జంకు కలిగించే జాలినిలేపే వెలుగు మెరుస్తూంది - నాకు కూడా ముందు కడుగు పెట్టి నాపనిమీద పోవడానికి జంకు వేసి వానిని చూస్తూ నిలబడ్డాను - వాడు మాటలాడకుండా దానినే పరీక్షిస్తున్నాడు - అది యివతలా అవతలా లక్కపెట్టుతో మూసిన తావీజు - రాగిది - కాస్త పెద్దదీని - ఆ యొజ్జదనానికి తోడది వేళ్ళక్కి చురుకుతూ ఉంటుందేమో!

" రామదాసూ! అదేమిటో చెప్పేవు కావులే "

" మంచి సమయమే ఎంచుకున్నావు! కధవినడానికి - నీకేం జోడూ గొడుగూ జొన్నచేలో తాళ్ళేల్లు లాగు నడుచుకు పోతున్నావు - నోట తడివుండాలా? ఊర్పులాడాలా? చూతాంలే నువ్వూ నేనూ మళ్లీ కలుసుకుంటే మరొకప్పుడు చెప్తాను దీనికథ " అంటూ తిరుగా తల వంచి దానినతి వాత్సల్యంతో తడవుతూ ముద్దులాడుతూ, ప్రేమతో నన్ను చూస్తూ, ఊరించినట్టు తలయూస్తూ మంద హాసం మొలపిస్తూ ఏదో జ్ఞానవిశేషం ప్రకటించేడా మౌనంలోనే.

" ఆ తావీజు కథ ఏమిటో తెలిసికోవా లనిపించింది నాకు - ఎక్కడలేని దాహాంనన్నా వరించినట్టయింది! నీడవిడచి ఎండలోకి వెళ్లడమంటే మనసొప్పలేదు - అటూ యిటూ చూస్తూ నిలబడ్డాను లిప్తమాత్రం - ఆః! అదిగో అక్కడ 'మహాలక్ష్మీవిలాస్' కాఫీహోటలు? నాఊప చదివినట్టు సార్థకంగా ఆ హోటలువైపు చూచేడు రామదాసు. ఏదయినా త్రాగాలనిపించింది నాకూను - జేబు తడవికొన్నాను - ఉన్నాయి - ఓ! కావలసినన్ని డబ్బులున్నాయి - " రామదాసూ కాఫీ హోటలుకి వెళదాం రా! అక్కడ కాస్త చల్లబడి నీకథ చెప్పుదువు గాని " అన్నాను.

" చల్లబడ్డానికేం - నాకాబాధ లేదుగాని - నీకు కథ చెప్పక తీరదంటే వస్తానుమరి "

" రావోయ్ - ఈ యెండ నెలా భరించడం? ఏదేనా చల్లని పానీయం త్రాగుతే కంఠం శబ్దిస్తుంది గాని "

నాకా బాధలేదు సుమా అంటూ కాఫీ హోటలు వైపున పోవ నారంభించేడు. నేనూ వానివెంట పడ్డాను. ఆ హోటేలులోకి వెళ్లగానే మొదట కంటబడ్డ మార్బిలు బల్లదగ్గర కుర్చీలో కూలబడి - కానక, కానక, కంటబడ్డ ప్రియుని వక్షంమీది ప్రియురాలివలె ఆ చల్లని, తెల్లని, నున్నని మార్బిలు బల్లమీద చెక్కిలిపెట్టి కన్నులు మూసికొని నిట్టూర్చి సుఖ మభినయించేడు. నా అవస్థా అలాగే ఉండగాని వానిని చూచి నా మనస్సు వెన్నలాగా వేడిలో కరిగిపోయింది.


" రామదాసూ! త్రాగుటకేం కావాల " న్నాను.

రామ (అలాపడుక్కునె) ఏదయినా సరె - నాకా బాధలేదన్నాడు. సోడా సర్బత్తు మంచుముక్కలతో సహా ముందుగా ఇమ్మన్నాను - ఆగ్లాసు అందుకొని రామదాసు గడగడా రెండు గుక్కిళ్లు త్రాగి - పెదవులు చప్పరించుకుంటూ గద్గదిక సవరించుకొని - మెడలో రక్షవంక చూచుకొని చూచుకొని - ఏదో చెప్పబోయి - అలసటగా కన్నులువాల్చి అట్టె తెప్పిరిలి అదోవిధంగా నావైపు చూచేడు "

రామదాసూ - ఏమైనా తినాలని ఉంటే తిను, మొమాటం పడకన్నాను.

రా:—తింటానులే నాకు మొమాట మేమిటి!

ఈరక్ష:—ఇది రక్ష తెలిసిందా - మహామంత్ర మొకటి రాగిరేకు మీదగాని వ్రాసి పూజచేసి దానికో విచిత్ర సత్యం కల్పించి ఒక గొప్పమాంత్రి కుడిచ్చేడు... నాకియ్య లేదు - ఏరీ మన ప్రాంతాల్లో అంతటి మాంత్రికులూ లేరు అలాంటి శాస్త్రం చదివినవాళ్లూ లేరు- ఈ ప్రజ్ఞ మళయాళి లది. (ఏదీ బాబూ కాస్త పంచదార వెయ్యి కాఫీలోను) కాఫీ చల్లారబోస్తూ "అయితే - రాఘవులూ నమ్ము నామాట. అటువేపు మంత్రాలు పిలుస్తే పలుకుతాయి - పిశాచాల్లాగు పనిచేస్తాయి - మహాసత్వంగల మంత్రా లుంటాయి. (చాలు నాయనా పానకం అయిపోయింది. కాస్త డికాక్షను పొయ్యి... అయ్యో ఇది చేదెక్కిపో యింది కాబోలు, కొంచెం పాలు వెయ్య వయ్యా అయ్యరూ ఏమిటలా చూస్తావు? కావలిస్తే మరో కాసూ పరకో ఎక్కువగా తీసుకో,



రాఘవులూ! ఏం చెబుతున్నాను?

నేను:—మంత్రాల విషయం?

రామ:—ఔను వాని సత్వం మళయాళ దేశంలో?

నేను:—నీవు మళయాళం వెళ్లేవా?

రామ:—ఊఁహుఁ! చెప్తానుండు (కాఫీ గడగడ త్రాగేడు, కప్పుబల్లమీద పెడుతూ విశ్వాస పూరితము లయిన చూపులతో నావంక చూచి.

అయితే రాఘవులూ - నాకో మళయాళపు స్నేహితు డుండే వాడు - వాడాంధ్రుడే గాని చాలకాలం మళ యాళంలో వున్నాడు-వాడి పేరు - రుద్రయ్య - వాడిచ్చేడు నాకీరక్ష.

నేను:—సరే! అయితే దీనిసత్వం ఏమిటి?

రామ:—చెప్తున్నానుగా? ఏదీ అయ్యరూ మరికొం చెం ఉప్మా తెమ్మన్నాను - ఓ చాలు - ఒకకప్పు కాఫీ మాత్రం ఇచ్చి - కాస్త బాగా కలుపు ఇందాకలా లాగు పాడు చెయ్యక.

పెదవుల సందున నాల్క సవరించుకుంటూ నావేపు చూచేడు. ఎంతో సంతుష్టి సత్వం తోచింది వాని చూపు లలో - ఎంతో నిలుకడా ధీమా తోచింది - వాని కూర్చో డంలో, ఎంతో నిండూ నిదానం తోచింది వాని మాటలలో.

రాఘవులూ, స్నేహితుడంటే రుద్రయ్యే స్నేహితుడు. వాని వద్ద ఇదేకాదు - ఎన్నోరకాల రక్షలుండవి.

ఏపని కావలిస్తే ఆ పనివానిక సంకల్పం కలుగగానే నెరవేరిం దన్నమాటే, ఔను మహా మంత్రా లంటే అలాగే పలుకుతాయి.

అయ్యరూ కాఫీ చాలా వేడి గా చేసేవు - ఈవేడి చాలింది కాదూ బాబూ పయిని - సరే - ఇది ఇలా చల్లారుతూ ఉంటుంది. అందాకా ఊరికే కూర్చుని దేమిటి రెండిడ్లీలు పట్రా అయితే రాఘవులూ - వాడిచ్చేడు నాకీరక్ష.

నేను మందహాసంతో వాని మాటలు వింటున్నాను - రక్షలన్నా మంత్రాలన్నా నాకేమీ నమ్మకం లేదు - అయినా వాడేం చెప్పబోతున్నాడో విందామనే కుతూ హలం మాత్రం నాకు హెచ్చవుతూంది. అందుకని ఈ రక్షసత్వం ఏమిటో చెబుదూ! అన్నాను.

అదే చెబుతున్నాను - దీనిమాటే - దీనిని – మెడలో గాని, మొలనుగాని ముంజేతను గాని ధరిస్తే – ఆకలి దప్పులా వ్యక్తినంటవు - ఒక్కటే నీకు దాఖలా. దీనిలో ఏ సత్త్వం లేకపోతే - నిప్పులు చెరుగుతూన్న ఈ నిదాఘ సమయంలో కాలికీ తలకీ కప్పేనా లేకుండా ఎలా నడుస్తున్నాననుకున్నావు ఇంతసేపూను? – దీనిమాటకేం అసలా భయంకరమయిన కథ వింటే నీ వాశ్చర్యపడి పోతావు. ఉండు కాఫీ త్రాగి చెప్తాను - తీపి నోరు పట్టింది కాదు - కాఫీ త్రాగిన గంటదాకా ఆతీపా ఆకమ్మనా ఆరుచీ నోరు పట్టుకోవాలి - పోనీ - ఏవీ రెండు మైసూరుపాకు ముక్కలు పడీ అయ్యరూ నములుతూ మా రాఘవులుకీ కథ చెప్పేస్తాను.

నాతో పాటు అయ్యరుకూడా వానిని మందహాసంతో చూస్తూ అడిగినవల్లా ఇస్తూ కొంచెందూరంలో కథవినే కుతూహలంలో నిలబడ్డాడు.

రామ:—ఏమిటనుకున్నావు రాఘవులూ దీని మహిమ! రుద్రయ్య మహాపరాకాష్ట గల ముండాకొడుకు - దేవుడయినా సరే దయ్యమయినా సరే కదిపి దాని సత్యం చూచి మరీ నిద్రపోయేవాడు - వాడు అయ్యో! పంచభూతాలూ వాడి దగ్గర భయపడేవి. ఈరక్ష మళయాళంలో వ్రాయించేడు - వాళ్ల గురువుచేత - ఎందుకో తెలుసునా యెడారులు చూడాలని బుద్ధిపుట్టింది వానికి.

నేను:—అదెలాగు?

రామ:—చెప్తాను విను - కొందరు అరబ్బీల సహాయం వల్ల బయల్దేరేడు – ఎడారులలో ప్రవేశించేడు - ఆ అరబ్బీలు ఒంటెలమీద కావలసిన నీరూ ఆహార పదార్థాలూ సేకరించుకొని - ప్రయాణం చేసేరు. రుద్రయ్యో, మహా సాహసుడు - ఈ రక్షమాత్రం మెడలో కట్టుకొని - కాలికి జోడేనా లేకుండా, కంటికి చలువ అద్దమేనా లేకుండా కడకో చిన్న గిడుగేనా చేత పట్టుకోకుండా బయల్దేరేడు వాళ్లతో. ఓ! వానికన్ని భాషలూ వచ్చు - అరబ్బీ భాష బాగా మాటాడేవాడు - వాళ్లు వాని ప్రయాణ సంసిద్ధత చూచి ఆశ్చర్యపడ్డారు - మందహాసంతో రుద్రయ్య ఈ రక్షవారికి చూపించేడు - ఇందులో ఉన్నాయి అన్నీని - ఇదిఉంటే చాలన్నాడు రుద్రయ్య.. రాఘవులూ! రుద్రయ్య కథలు చెప్పేవాడు! ఏభాషలో కావలస్తే ఆభాషలో ఏరసం కావలస్తే ఆరసం పోషిస్తూ అంత చక్కగా చెప్పేవాడు కథలు - నాకీ మాత్రమేనా కథ అల్లడం వాని సహవాసం వల్లే అబ్బింది.

నేను:—సరే అసలు కథ కానీ?

రామ:—వెళ్లనీ! వాళ్లా యెడారిలో ప్రవేశించడానికి కాస్త అవకాశం ఇవ్వవద్దూ? వాళ్లా యెడారి దాటి తిరిగీ నియమితకాలంలో రాలేక పోయారు - వారి ఆహార పదార్థాలూ, నీరూ అయిపోయినాయి. ఒంటెలు కూడా ఒక్కొక్కటీ నశించి పోతున్నాయి.

ఆవేళ ఎండేమిటి? ఈవేళ ఎండ చూచేవా ఎలాగు కాస్తూందో, దానిని రెండుచేత వీలయితే మూడుచేత కూడా గుణించు - అలాటి యెండ! ఇసుకనేల - నిలువడానికి చెట్టునీడయినా లేదుగదా, ఆ చుట్టుప్రక్కల ఎక్కడాను - అయ్యరూ! ఐస్‌వాటర్ (Ice Water) ఒక కప్పుడు తీసుకురా? నిమ్మవాసన వేసే షర్బత్తుంటే కొంచెం దానిలో వెయ్యి...అయితే రాఘవులూ ఆ అరబ్బీలు - పోదాం రమ్మని పోరుపెట్టేరు - వాళ్ల కాకలి దప్పులు కలిగినప్పుడే రక్షముట్టుకొండనే వాడు రుద్రయ్య. కొంత అవి ఉపశమించినట్టు వారు తాత్కాలికంగా సంతుష్టి పడేవారు ఆరంభంలో. తరువాత ఏమయిందనుకున్నావు? నీలాగే వాళ్లకు కూడా ఆ రక్షసత్త్వంలో నమ్మకం ఉండేది కాదు - అందుచేత ఆ రక్షవారి పట్ల పని చేయడం మానేసింది - అందుకని వాళ్లేం చేసేరు? ఆచేరువనున్న ఒక్క కొండలోయకు పోతున్నామని రుద్రయ్యతో చెప్పి అట్టు వడివడి నడవడం మొదలుపెట్టేరు - రుద్రయ్య వారి బలహీనతకు నవ్వుకొని సరె వెళ్లండన్నాడు – తాను మెల్లిగా వసంతకాలంలో ఉద్యానవిహారం చేసినట్టు సవిలాసంగా ఈలపాడుతూ వారి వెనుక నడిచేవాడు - అతనికి ఆకలి దప్పుల ఖాతేరుండేది కాదు - అయితే ఆ కొండల చేరువను కూడుకున్న వానమబ్బుల బొమముడితో గురుగురు గర్జనలతో ఆకాశం పలుకరిస్తే వానికి ఆనందంగానే ఉండేది - ముత్తెపుచిప్పల లాగా కన్నులు వాన

చినుకుకోసం విశాలంగా విడి ఆయెండమావుల కెరటాలలో తేలేవి - కోపించి శాంతించిన వాని కంఠస్వరం లాగా ఉరుములు సర్దుకుపోయేవి - మబ్బు ముడి విడి పోయేది - సంజ నవ్వుతో కొండలచాటున హేళన చేసేది ఆసాయాహ్నపు పడమటిదిక్కు-ఇదంతా పోల్చి రుద్రయ్య కొంచెం రోషించుకునే వాడు-ఒకటి రెండుదినాలు అలాగు ఉడుక్కున్నాడు; ఎండవేడికీ వాన ఊరింపులకీను. అగబ్బులా కొండ చరియిలలో మున్నెప్పుడో నీరు ప్రవహించిన కాల్వల లోతులు పరీక్షిస్తూ అనగా అన్ని పల్లాలూ వెతగుతూ పిడచగడుతూన్న నాల్కలతో వడకి పోతూన్న శరీరాలతో తీరని నీటిఆశతో అలా కొండల నడుమ తిరుగుతున్నారు - రుద్రయ్య కొండ మొదలే విడి నేడు "ఆకలేమిటి? దప్పికేమిటి? ఈరెండూ ఆతనికి తెలిసేవి కావు సరిగదా, ఈ శబ్దాలసలే వాని చెవిపట్టేవి కాదు - అయితే నీరంటే ఆప్యాయంగా ఉండేది వాని మనస్సులో - నీటి చల్లదనం దాహమార్చే శక్తి ఇవన్నీ తలచుకొని ప్రాతవిద్యత్తును మెచ్చుకొన్నట్టు "ఆహా" అని తలయూచేవాడు-అయితేనేం - రక్షః క్షుత్పిపాసా కుఠారం - వానికేం - ఇలాగాలోచిస్తూ ధైర్యం తెచ్చుకుంటూ ఆలోయక్రింది భాగంలో ఒక బండరాతిమీద ఊలపాడుతూ కూర్చున్నాడు - సీసంలాగు వాని హృదయం బరువెక్కి పోయింది - ఏదో జాలి రేగింది అక్కడ-కరుగుతే మాత్రం ఏమిటి సీసంబరువు తగ్గుతుందా? వాని చెవులలో ఒక విధమయిన దూరపు హోరు వినిపించింది - అది క్రమంగా దగ్గరపడుతూన్నట్టు గట్టిగా శబ్దించింది...

ఏదీ అయ్యారూ! చల్లని నీళ్లో బాల్చీతో తీసుకురా తలా ముఖం కడుక్కుంటాను...తల వేడెక్కి పోయిందోయ్ రాఘవులూ!

నేను:—కథారచన చేయడంలో ఆలోచన లధికమయి పోయి కాబోలు!

రాము:—రచనేమిటి? నేను కల్పిస్తున్నా ననుకున్నావా ఏమిటి? బాగుంది! జరిగినది జరిగినట్టూ చెప్పడానికి ఆలోచన ఎందుకూ?

నేను:—కథ కాస్త రుచిగా ఉండడానికి కాస్త వర్ణనాదికాలుం డొద్దటోయ్! సరే-కానీ తరవాత ఏమయింది.

రాము:—ఇక్కడే ఉంది కథ చిక్కదన మంతాను. ఆలా వాని చెల్లిలోపడ్డ హోరుపై పడ్డట్టయింది ఆతడు వెనుకదిరిగి చూచేసరికి జా నెడుదూరంలో నమ్మమీ రాఘవులూ! నురుగ నురుగలుగా ఒక కెరటం మీదనింకొకటి పొరలి చుట్ట పెట్టుకొని దొరలుతూన్న ఎఱ్ఱని బురదనీటి ప్రవాహముఖం వానికి ముఖాముఖి తారసపడ్డాది - వెంటనే అదేమిటో వాని కర్థంకాలేదో- మరేమయిందో చెప్పలేనుగాని వానిని క్రమ్మేసిందా ప్రవాహం - రుద్రుణ్ణి గంగాభవాని కౌగిలింత చేసుకుంది - ప్రేమించి చేసుకున్న పెండ్లి కాదటోయ్ వారిది - (కట్టుపంచ కొంగొంగుతో ముఖం తుడుచుకుంటూ క్రీగంట నాముఖం చూచి "సంఘ సంస్కరణ చేసేడు కాడటోయ్ - అదీ మజా - అపాటిత్యాగం సంఘం కోసం చెయ్యొద్దూ"

నేను:—ఏంత్యాగం?

రాము:—ప్రాణత్యాగం.

నేను:—అయ్యో పాపం...ఏం కథ విషాదాంతం చేసేవు.

రాము:—అది యెలా జరుగుతే అలా చెప్పడమా? శ్రోతల అభిరుచు లెరిగి చెప్పడమా?

నేను:—రుద్రయ్య - అయితే దొరికి పోయేవు - నీకథ కల్పితమేగాని నిజంకాదు. మీ రుద్రయ్య అలా ప్రవాహంలో కొట్టుకొని పోతే ఈ రక్ష నీ మెడలోకి ఎలా వచ్చింది.

రాము:—నవ్వుతూ - ఉపసంహారం ఉందోయ్ కథకీ!

నేను:—ఏమిటా ఉపసంహారం!

రాము:—కొండమీద అరబ్బు లేమయినా రనుకున్నావు - ఆ ప్రవాహంలో నీటిని తోలుసంచులలో కుట్టి 'రుద్రయ్య! రుద్రయ్య' అని కేకలు వేస్తూ కొండదిగి వచ్చేరు - హోరుతో గలగలా ప్రవహిస్తూన్న ప్రవాహం తప్ప వారికి రుద్రయ్య కనబడలేదు - ఆతడు ఇంతసేపూ విడిసిన చోటుకు వచ్చేరు వాళ్లు. జాలిగా ఆతడు కూర్చుండిన చోటు చూచేడొక పెద్ద అరబ్బీ. త్రుళ్లిపడి వంగి

ఏదో చేత్తోఎత్తి "అయ్యో! రుద్రయ్య గతించేడు. ఇదిగో వానిరక్ష - ఇది తీసికొని వెళ్లువాని కుటుంబానికిచ్చేదాం" అన్నాడు.

ఇంకొక అరబ్బీ - అలాగు కాదు మనము ఎడారులలో తిరుగుతూన్నప్పుడు నాతో రుద్రయ్య ఈ రక్షను గూర్చి చెబుతూ తన వెనుక ఈరక్ష రామదాసుకి చెందాలన్నాడు-

వాళ్లు దానిని పదిలంగా దాచితెచ్చి పూలలో పెట్టి మరీ ఇచ్చేశారు - ఆరక్షే - ఈరక్ష - శ్రీరామరక్ష - వెయ్యేళ్లాయుష్యం.

అసిరమ్మా నీ యెంగిలాకు.

ఇదే నీ కాశీర్వాదం -కథకుభరతవాక్యం కూడాను-

Thank you

నకళ్లు చూసి మోసపోవద్దు!




"రాజా" స్నో

అన్ని చోట్లా దొరకుతుంది

చాలకాలపుది | మొదటిరకం | సాటిలేదు

బాద్‌షాహి

రోమ సంహారి సబ్బు

అందమయిన టిన్ను పెట్టెలో బిళ్లలు పెట్టి వున్నవి.

3 బిళ్లల పెట్టె కిమ్మతు ౧-౨ అణాలు. ఖర్చులు ప్రత్యేకము

మంచి పరిమళము నిస్తుంది. ఎల్లప్పుడు దీన్ని వుపయోగించండి

సోలు ఏజంట్లు ;—

C. C. MAHAJAN & CO.,

281 Jumma Masjid, BOMBAY 2

మద్రాసు వర్తకులు :—

జె. యం. సేట్

260 చైనాబజారు రోడ్డు, మద్రాసు